జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 22 సెప్టెంబర్ 2025 పేజీలు : 14


2 లో..

త్రిబుల్ ఆర్ దక్షిణభాగం వివరాలు కేంద్రం వద్దకు రాలేదు

## జాన్ పహాడ్ జవహర్ లిఫ్ట్ పనులు
# పరిశీలించిన మంత్రి ఉత్తమ్

కృష్ణా జలాలు పంపకాలలో తెలంగాణాకు రావాల్సిన వాటాకోసం కృషి చేస్తాం

డిసెంబర్ కల్లా పనులు పూర్తి చేస్తామన్న కాంట్రాక్టర్.. మంత్రి పర్యటనలో ప్రోటోకాల్ పాటించని అధికారులు


2 లో..

## నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి సీనియర్ అసిస్టెంట్ భార్గవ్ సస్పెండ్

ఐసీయూ కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు చెల్లించని సీనియర్ అసిస్టెంట్ ఉత్తర్వులు వెల్లడించిన నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి

2 లో..



## నియోజకవర్గం అభివృద్ధి
# లక్ష్యంగా ప్రణాళికలు

చౌటుప్పల్ మండలంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

...ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



వార్త 2లో

# కాటం మహేష్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు కాటం మహేష్ ఇటీవల కాలంలో మరణించడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. మృతుని పిల్లల చదువుల విషయంలో భవిష్యత్తులో తన వంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేష్, డిసిసి కార్యదర్శి కందిమల్ల శిశుపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, అద్దెల లింగారెడ్డి, పొట్లపల్లి రవి, తెలుసూరి సైదులు, ఎర్పుల నంసింహ, సాగర్ల నాగరాజు, మల్లేష్, పొట్లపల్లి లింగస్వామి పాల్గొన్నారు.



## గుంజలూరు గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**చివ్వెంల సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):**

చివ్వెంల మండలం గుంజలూరు గ్రామంలో ఆదివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని అన్నారు. ప్రకృతిని పూజించే గొప్ప సంప్రదాయం తెలంగాణ సొంతమని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలను పూజిస్తామని తెలిపారు. తెలంగాణ ఆడపడచులు అందరూ సంతోషంగా జరుపుకునే పెద్దపండుగ బతుకమ్మ అన్నారు. బతుకమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుంజలూరు గ్రామంలోనీ చిన్నారులు పాల్గొన్నారు.



# నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి సీనియర్ అసిస్టెంట్ భార్గవ్ సస్పెండ్

**ఐసీయూ కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు చెల్లించని సీనియర్ అసిస్టెంట్**

**ఉత్తర్వులు వెల్లడించిన నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్లగొండ సెప్టెంబర్ 21, (ప్రజాజ్యోతి ప్రతినిది) : నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలోని సీనియర్ అసిస్టెంట్ భార్గవ్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి సస్పెండ్ చేశారు. నల్లగొండ ప్రభుత్వాస్పత్రిలోని ఐసీయూ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేసినందుకు అతనిపై సస్పెండ్ వేటు పడింది. కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల ఆల్ఫా స్వయం శక్తి సంఘం కాంట్రాక్ట్ మార్చి 31 తో ముగిసింది. ఏప్రిల్ నుంచి మళ్లీ కాంట్రాక్టును రెన్యువల్ చేయడం లేదా కొత్త సంఘానికి అవకాశం కల్పించాల్సి ఉండగా ఆ ఫైల్ ను ఇప్పటివరకు సీనియర్ అసిస్టెంట్ భార్గవ్ పట్టించుకోలేదు. దీనితో ఏప్రిల్ నుంచి వారికి వేతనాలు అందడం లేదు. ఈ విషయాన్ని అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై పూర్తి విచారణ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి సీనియర్ అసిస్టెంట్ భార్గవ్ ను సస్పెండ్ చేస్తూ క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. క్రమశిక్షణ చర్యలు పూర్తయ్యే వరకు భార్గవ్ ముందస్తు అనుమతి లేకుండా ఎక్కడికి వెళ్ళరాదని ఉత్తర్వులో కలెక్టర్ పేర్కొన్నారు.

# ట్రిబుల్ ఆర్ దక్షిణభాగం వివరాలు కేంద్రం వద్దకు రాలేదు

**భూ నిర్వాసితులతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**భూ బాధితులకు బిజెపి అండగా ఉంటుంది రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు**

**ఓ ఆర్ ఆర్ నుంచి ట్రిపులర్ మధ్య 50 కిలోమీటర్ల దూరం ఉండాలి భూ బాధితులు**

**దివిస్ కంపెనీ వల్ల అలైన్మెంట్ వంకర్లు తిరిగింది**

**మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి అధ్యక్షుడు రామచంద్ర రావు లకు బాధితుల వినతి**

**తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరామ్ కు వినతిపత్రం అందజేత**

సంస్థాన్ నారాయణపురం,

సెప్టెంబర్ 21, (ప్రజాజ్యోతి) : ట్రిబుల్ ఆర్ దక్షిణభాగం రోడ్డు వివరాలు కేంద్ర ప్రభుత్వం వద్దకు రాలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ట్రిబుల్ ఆర్ భూ బాధితులు ఆదివారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుని



కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు ట్రిబుల్ ఆర్ రోడ్డు ఓ ఆర్ ఆర్ నుంచి కేవలం 28 కిలోమీటర్ల దూరంలోనే ఉందని, దివిస్ కంపెనీ వలన రోడ్డంతా వంకలుగా మారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు పండే ఎక్కువ విలువైన భూములు ఈ అలైన్మెంట్ లో ఉన్నాయని తెలిపారు. ఓఆర్ నుంచి 50 కిలోమీటర్ల దూరంలో ట్రిబుల్ ఆర్ రోడ్డు వస్తే భూముల విలువ తక్కువగా ఉంటుందని ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదా అవుతుందని వివరించారు. స్పందించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వం వద్దకు ట్రిబుల్ ఆర్ రోడ్డు వివరాలు అందలేదని వచ్చాక రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు మాట్లాడుతూ భూ బాధితుల పక్షాన తమ పార్టీ పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రకాష్ రెడ్డి, దోనూరు వీరారెడ్డి, జక్కలి రాజు యాదవ్, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్, భూ బాధితులు పల్లె పుష్పారెడ్డి, పల్లె శేఖర్ రెడ్డి, నడికుడి అంజయ్య, మన్నె నరేందర్ రెడ్డి, పల్లె భాస్కర్ రెడ్డి, గుప్తా నరేందర్ రెడ్డి, పొట్ట ప్రభాకర్ గౌడ్, జాల వెంకటేష్, వర్ధన్ నాగార్జున, గాజుల భగత్, గుండె బుచ్చయ్య,, సుక్క గోపాల్, వడ్డేపల్లి స్వామి, యశోద, జాల లింగస్వామి, చిలువేరు స్వామి, మేకల నరసింహ, కొలను వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను కలిసి వినతి పత్రం అందజేశారు. బాధితుల కొండగా ఉంటానని కోదండరాం హామీ ఇచ్చారు.

# జాన్ పహాడ్ జవహర్ లిఫ్ట్ పనులు పరిశీలించిన మంత్రి ఉత్తమ్

**కృష్ణా జలాలు పంపకాలలో తెలంగాణాకు రావాల్సిన వాటాకోసం కృషి చేస్తాం**

**డిసెంబర్ కల్లా పనులు పూర్తి చేస్తామన్న కాంట్రాక్టర్**

**మంత్రి పర్యటనలో ప్రోటోకాల్ పాటించని అధికారులు**

**పాలక వీడు, సెప్టెంబర్ 21)ప్రజా జ్యోతి):**

ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచడాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని ,ఈ విషయంలో తెలంగాణకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన సూర్యాపేట జిల్లా, పాలకీడు మండలం ,జాన్ పహడ్ గ్రామంలో కృష్ణా నది పై నిర్మిస్తున్న జవహర్ జాన్ పహడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు.

**కృష్ణా నది జలాల పంపకంలో గత పాలకులు పదేళ్ల నిర్లక్ష్యం చేయటంతో కృష్ణా నదిలో 811**

టి యమ్ సి లలో ఆంధ్ర కి 512 టి యమ్ సి లు, తెలంగాణాకి 299 టి యమ్ సి లకి వ్రాత పూర్వకంగా ఒప్పుకున్నారని, కానీ తాము అధికారంలోకి వచ్చాక నదీ పరివాహక ప్రాంతం,ఆయకట్టు, జనాభా ను పరిగణనలోకి తీసుకొని నీటి కేటాయింపులు చేయాలని కోరడం జరిగిందని , దీని ప్రకారం తెలంగాణ కు 70 శాతం జలాలు కేటాయించాలని పోరాడుతున్నామని, ఇప్పటికే ఒకసారి ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించామని, తిరిగి సోమవారం రాత్రి మరోసారి ఢిల్లీ వెళ్లి తెలంగాణాకు న్యాయం జరిగేలా వాదనలు వినిపిస్తామని మంత్రి తెలిపారు.తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్ట్ ను నిర్మించేందుకు దృఢ సంకల్పం తో ఉన్నామని,త్వరలో కార్యాచరణ మొదలు పెడతామని తెలిపారు. గత పాలకులు లక్ష కోట్లతో కాళేశ్వరం పేరుతో 3 బ్యారేజ్ లు నిర్మిస్తే మూడేళ్ళకే కూలిపోయాయని, యన్ డి ఎస్ ఎ నివేదిక ప్రకారం బ్యారేజ్ పునరుద్ధరణ పనులు చేసేందుకు ముందుకు వెళ్తామని మంత్రి వెల్లడించారు.ఈ ప్రాంతం నుండి 6 సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా, 7 సంవత్సరాలు పార్టీ అధ్యక్షుడిగా ఉన్నానని ,ఈ ప్రాంత ప్రజలు చూయించే ప్రేమానురాగాలకు కృతజ్ఞతగా ఉంటానని, బడుగు, బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ,మహిళల జీవితాలను మెరుగుపడేందుకు 24 గంటలు కృషి చేస్తున్నానని చెప్పారు. తను ఎక్కడ ఉన్నా కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల్లో అభివృద్ధిపై ప్రతిరోజు ఒక గంట సమీక్ష నిర్వహించేలా దినచర్య ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. జవహర్ జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికన వేగవంతంగా, నాణ్యత పాటిస్తూ పూర్తి చేయాలని మంత్రి కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ను 302 కోట్ల రూపాయలతో నిర్మించటం జరుగుతున్నదని, దీని ద్వారా అలింగాపురం,రాఘవపురం, బొత్తలపాలెం, కోమటికుంట,మీగడం



పాడు తండా, చెరువు తండా, హనుమాయగూడెం,పాలకీడు, సజ్జాపురం, నాగిరెడ్డి గూడెం గ్రామాలలోని 10,000 ఎకరాలకి సాగునీరు ,అలాగే జాన్ పహాడ్ చెరువు కి నీరు అందించటం జరుగుతుందని తెలిపారు.లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ లో రైతులకు న్యాయం జరిగేలా పూర్తి చేయాలని ఆర్డీఓ ను ఆదేశించారు. భూసేకరణ లో రెండు పార్యాయాలుగా చేయగా మొదటి దఫగా 30ఎకరాలకు నష్ట పరిహారం చెల్లించమాచామని, రెండవ విడతగా 9ఎకరాలకు చెల్లించాల్సి ఉన్నదని వాటిని పారశీలించి చెబుతానని చెప్పటం జరిగింది. డిసెంబర్ చివరి నాటికి జవహర్ జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేసే పదివేల ఎకరాలకు పుష్కలంగా సాగునీరు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మంత్రి కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

**ప్రోటోకాల్ పాటించని అధికారుల**

మంత్రి ప్రోగ్రాంలో ప్రోటోకాల్ నిబంధనలు పాటించని అధికారులుమంత్రి ఉత్తమ్ జానపహాడ్ జవహర్ ఎత్తిపోతల పథకం పరిశీలినాలో భాగంగా ఆదివారం లిఫ్ట్ పనుల పరిశీలన చేయడం లో ప్రోటో కాల్ ను పాటించకుండా, స్థానిక తాశీల్దార్ కమలాకర్ ని స్టేజ్ పైకి పిలవకుండా,ఉమ్మడి నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బెల్లంకొండ విజయలక్ష్మి ని పిలవకుండా వారి భర్త అయిన నరసింహారావు ని స్టేజ్ పై పిలవటం, అదికూడా మంత్రి గారి సమక్షంలో జరగడం పై పలువురు ప్రజల చర్చించుకోవటడం, స్త్రీ లకు గౌరవం లేదా? పదవి భార్యలది పెత్తనం భర్తలదా.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుంది అని గొప్పలు చెప్పడమేగాని చేతలలో ఏమి లేదా? అనిప్రజలు చర్చించు కొంటున్నారు.మహిళలకు దక్కాల్సిన గౌరవం దక్కకుండా ఇంకా వారిని వంటింటికి పరిమితం చేస్తారా అని అంటున్న ప్రజా సంఘాలు.ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ ఈ యన్ సి రమేష్ బాబు, జిల్లా ఎస్పి నరసింహ, ,ఆర్డివో శ్రీనివాసులు,ఇరిగేషన్ ఎస్ ఈ నాగ భూషణం, డి ఈ సత్యనారాయణ, హరి కిషోర్,ఏఈ సతీష్, కాంట్రాక్టర్ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుబ్బారావు, మాజీ ఎం పి పి గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ మోటిలాల్ నాయక్, మాజీ ఎం పి టి సీలు, మండల నాయకులు, జిల్లా నాయకులు, మాజీ సర్పంచులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప కోవెలలో వైభవంగా మహా మృత్యుంజయ హోమం

**– ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు**



**అనంతగిరి, సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి:**

తెలంగాణ శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప స్వామి కోవెలలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో ఆదివారం అమావాస్య సందర్భంగా మహా మృత్యుంజయ హోమం వైభవంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో సమస్త ప్రజలు అప మృత్యు బయ దోషాలు తొలగి ఆరోగ్యంగా జీవించాలని హోమం నిర్వహించడం అయినది ఈ హోమానికి దాతలుగా హనుమకొండ వాస్తవ్యులు కూనబోయిన రాజ మహేందర్ మంగతాయారమ్మ దంపతులు వ్యవహరించారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, కొండపల్లి కిషన్ రావు, కొమరగిరి సాయి ప్రమోద్, గాదం శ్రీను, గరిడేపల్లి ఉపేందర్ యాగ్నిక స్వామి తీర్థం వెంకటేష్ శర్మ మరియు భక్తులు పాల్గొన్నారు.

# మద్యం తాగనికే డబుల్ బెడ్ రూమ్లా?...

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో జాప్యం తగదు**

**నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలి – సిపిఎం డిమాండ్**

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)**

మందుబాబులు మద్యం తాగనికే డబుల్ బెడ్ రూమ్ లు ఉపయోగపడుతున్నాయన్ని, ఇక డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో జాప్యం తగదు అని వెంటనే నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని జిబ్లక్ పల్లి గ్రామంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మాణం చేసి వదిలేసారని ప్రభుత్వాలు మారిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ మాత్రం జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇప్పటికే కిటికీలు పగిలిపోయాయని అక్కడ రోజు మద్యం తాగనికే డబుల్ బెడ్ రూములు ఉపయోగపడుతున్నాయని మద్యంతోపాటు అక్కడ ఉన్న రూములలో పూర్తిగా మరుగుదొడ్డలాగా ఉపయోగించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ విషయంలో చాలామందికి ఇల్లు నిర్మాణం ప్రారంభించిన కూడా మొదటి దశ బిల్లులు కూడా వారికి చెల్లించలేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి డబ్బులు రాక పని ఆపేసుకున్నారని అన్నారు. వెంటనే నిర్మాణం ప్రారంభించిన వారందరికీ డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, మండల కమిటీ సభ్యులు సామ జంగారెడ్డి, నాయకులు సత్తిరెడ్డి, మల్లారెడ్డి, పాండు రంగారెడ్డి, సుధాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, మల్లారెడ్డి, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో 25, 26న జరిగే పివైఎల్ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**నల్గొండ నాగయ్య, ధరావత్ రవి (పివైఎల్) సూర్యాపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు**

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలో ఈనెల 25, 26న జరిగే ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) సూర్యాపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్గొండ నాగయ్య, ధరావత్ రవి పిలుపునిచ్చారు. ఆదివారం కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువకులకు అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి ఆ హామీలు అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. వైద్యరంగంలో ఉన్న సమస్యలు




పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ వైద్యరంగంలో, మెడికల్ మాఫియాలో జరుగుతున్న దోపిడిని అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ వారి పబ్బం గడుపుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం మూలంగానే పేద ప్రజలను వైద్యం పేరుతో పీల్చి పిప్పి చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగం, వైద్యం, గంజాయి, డ్రగ్స్, యువకుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహించే క్రమంలో రాజకీయంగా మరిన్ని విషయాలు తెలుసుకోవడం కోసం రాజకీయ శిక్షణ తరగతులు కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిర్మాణం పని విధానం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, మార్క్సిస్టు మహోపాధ్యాయుల జీవిత చరిత్ర, మతం ఫాసిజం, నిరుద్యోగ సమస్య మన కర్తవ్యం అనే అంశాలపై క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులకు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన వేముల వీరేశం

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 21( ప్రజా జ్యోతి):**

తెలంగాణ ఉద్యమకారుడు మంటిపల్లి యాదగిరి గుండెపోటుతో మృతి చెందగా వారి పార్థివ దేహం వద్ద నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పాల్గొని ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్టణ కేంద్రానికి చెందిన సొల్లేటి శివ అనారోగ్య కారణంతో మృతిచెందగా వారి పార్థివదేహానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల



సత్తయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఊశయ్య, కన్నబోయిన సైదులు యాదవ్, గడుసు శశిధర్ రెడ్డి, మంటి పల్లిశ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి, జేరిపోతుల భరత్ గౌడ్, జొన్నలగడ్డ రాజశేఖర్ రెడ్డి, వడ్డేపల్లి నాగరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరులో కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

**ఆలేరు, సెప్టెంబర్ 21( ప్రజా జ్యోతి)**

:ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఆదివారం కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంత్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం నేతృత్వంలో, జిల్లా అధ్యక్షులు ఒరుగంటి గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కొల్లూరు గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్, కో కన్వీనర్ జివిలికపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు గంగాధరి సత్తయ్య, గంగాధరి పరమేశ్వర్, గంగాధరి శ్రావణ్ కుమార్, గుండ్లగూడెం శాఖ అధ్యక్షుడు గంగాధరి శ్రీనివాస్ సమక్షంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**అధ్యక్షుడుగా కట్కూరి రవి,**

ఉపాధ్యక్షుడు కట్కూరి కృష్ణ మూర్తి, ప్రధాన కార్యదర్శి కట్కూరి గోపి, కోశాధికారి కట్కూరి కరుణాకర్, సభ్యులుగా కట్కూరి బిక్షపతి, కట్కూరి పాపయ్య, కట్కూరి ఉప్పలయ్య, కట్కూరి చంద్రయ్య, కట్కూరి యాదగిరి, కట్కూరి రాములు, కట్కూరి స్వామి, కట్కూరి నరసింహులు, కట్కూరి అశోక్, కట్కూరి సిద్దులు, కట్కూరి శ్యామ్, కట్కూరి రాజు, కట్కూరి బాలరాజు, కట్కూరి భాను ప్రసాద్, ఏదునూరి బాల్ రాజ్, ఏదునూరి భాను ఎన్నికయ్యారు.



# ఆలేరు ను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కై ఉద్యమిస్తాం




**ఆలేరు, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):**

ఆలేరును రెవిన్యూ డివిజన్ సాధించేంతవరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాల తో ఉద్యమిస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు ఆదివారం ఆలేరు పట్టణంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ఆలేరు ప్రజల తలరాత మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన కోసం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి ఆలేరు తో పాటు మరో ఐదు మండలాలను కలిపి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు డివిజన్ ఏర్పాటు కై ఆలేరు ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రస్తావించినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోయింద అన్నారు రెవెన్యూ డివిజన్ సాధన కోసం తమ పార్టీ ఆధ్వర్యంలో కార్యచరణ రూపొందించుకొని దశలవారీగా ఉద్యమిస్తామన్నారు ప్రజా ఉద్యమానికి ప్రజా సంఘాల నాయకులు మేధావులు సహకరించాలని కోరారు ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, పట్టణ కార్యదర్శి గొట్టిపాముల శ్రీనివాసరావు, నాయకులు కందుల మధు, ఆంజనేయులు తదితరులు ఉన్నారు

# త్యాగశీలి.. కొండా లక్ష్మణ్ బాపూజీ

## తాటికొండ సీతయ్య.. మాజీ ఎంపీపీ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు



**తుంగతుర్తి, సెప్టెంబర్ 21,(ప్రజా జ్యోతి):**

నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొని 1952లో ఎమ్మెల్యేగా చట్టసభకు ఎన్నికైన నాటి నుండి తన జీవితాంతం ప్రజల హక్కుల కొరకు మన ప్రాంత అభివృద్ధికొరకు పాటు పడిన గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. బండరామారం లోని తన నివాసం లో కొండలక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి 13వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్, జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్,తునికి సాయిలు, వెంకటనారాయణ,గోపగాని వెంకన్న ,గ్రామ నాయకులు కొల్లూరి మహేందర్,అకారపు భాస్కర్ పాల్గొన్నారు.

# మెడికల్ సీటు సాధించిన రైతు బిడ్డ.. అభినందించిన గ్రామస్థులు

**గుండాల సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)**

: గుండాల మండలం మరిపడిగ గ్రామానికి చెందిన సింగారం సునీత ఉప్పలయ్య కూతురు సింగారం అర్చన అనే విద్యార్థిని నీట్ పరీక్షలో మంచి 357 అల్ ఇండియా ర్యాంక్ 2,99,000, తెలంగాణలో 8211ర్యాంక్ సాధించి వరంగల్లోని ప్రతిమ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటును పొందింది. గ్రామం నుంచి ఎంబిబిఎస్ కు ఎంపికైన మొట్టమొదటి



విద్యార్థిని సింగారం అర్చన కావడం విశేషం ఆమె తల్లిదండ్రులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబం ఈ సందర్భంగా గ్రామం నుంచి మెడికల్ సీట్ సాధించిన మొదటి విద్యార్థిని సింగారం అర్చనను గ్రామస్తులు ఆదివారం ఘనంగా సన్మానించారు. వనపర్తి పాఠశాలలో చదివిన ఆమెను మెడికల్ సీట్ సాధించడం అభినందనీయమని గ్రామంలోని మిగతా విద్యార్థులకు ఆదర్శమని కొనియాడారు ఈ సందర్భంగా ఆమెను శాలువాలతో సత్కరించి అభినందించారు.



# వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీరంగం రాముకు ఘన సన్మానం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి)**

:సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో మహాలయ పక్ష అమావాస్య తిథిని పురస్కరించుకుని వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ సభ్యులు శ్రీభానుపురి సేవా బృందం శ్రీరంగం రామును ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది పేదలకు, నిరాశ్రయులకు, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు,వారి సహాయకులకు అల్పాహారం పంపిణీ కార్యక్రమంలో శ్రీరంగం రాము అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు.అల్పాహార, అన్నదాన కార్యక్రమంలో శ్రీభానుపురి సేవా బృందం తరుపున శ్రీరంగం రాము అందిస్తున్న సేవలు హర్షనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాస్,పబ్బతి వేణుమాధవ్, జూలకంటి నాగరాజు,యామా సంతోష్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మహాలయ పక్ష అమావాస్య అన్నదానం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):మహాలయ పక్ష అమావాస్య తిథి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి104ఏ రీజియన్ 6 వాసవి యూత్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంపటి రవితేజ, యామా సంతోష్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాలకన్నా అన్నదానమెంతో గొప్పదని అన్నారు.అన్నదానంతో ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారని అన్నారు.ఎన్నో వేల జన్మలకు గానీ మానవజన్మ ప్రాప్తించదని, అటువంటి జన్మనిచ్చిన మన పూర్వీకులను గుర్తుంచుకుని ప్రార్థించాలని పేర్కొన్నారు.పితృపక్షంలో కనీసం



ఒక్కరోజైనా వారికి తర్పణం వదలాలని, సాధ్యం కాని వారు మహాలయ అమావాస్య నాడు పితృదేవతలకు పూజలు చేసి వారిని స్మరించుకోవడం అన్ని విధాలుగా శుభాలను చేకూరుస్తుందని అన్నారు.ప్రతి అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు.అన్నదాన కార్యక్రమానికి దాతల సహకారం మరువలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఈసీలు సింగిరికొండ రవీందర్,తోట శ్యామ్ ప్రసాద్, ఐపీసీలు, డిస్ట్రిక్ట్ ఇన్చార్జిలు, ఆర్సీలు, ఆర్ఎస్ లు, ఆర్ఈసిలు, జడ్సీలు,వివిధ వాసవి క్లబ్ ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మరణించిన మహిళా రైతు కుటుంబానికి.. ఎమ్మెల్యే బిఎల్ఆర్ 2 లక్షల ఆర్థిక సహాయం

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 21,( ప్రజాజ్యోతి ):**

నియోజకవర్గ పరిధిలోని అడవిదేవులపల్లి మండలం గోన్యతండా చెందిన మహిళా రైతు పాతులోతు దస్సి కుటుంబాన్ని ఆదివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు పరామర్శించారు. దస్సి చిత్రపటానికి పూలమాలలు వేసి



ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ కుటుంబ సభ్యులకు రెండు లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిలి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు బాలు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# 15 అడుగుల ఎత్తు పెరిగిన గోంగూర మొక్క



**గరిడేపల్లి,సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):**

సాధారణంగా గోంగూర మొక్కలు 3 4 నెలల పాటు మాత్రమే పెరిగి గరిష్టంగా 6 అడుగుల ఎత్తు వరకు ఎదుగుతాయి. అయితే సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పాత అప్పన్నపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ పీఈటి అలుగుబెల్లి కృష్ణారెడ్డి ఇంట్లో ఉన్న గోంగూర మొక్క ఒక ప్రత్యేక ఆకర్షణగా మారింది. సంవత్సరం పాటు నిలిచి, 15 అడుగుల మేర ఎత్తు పెరిగిన ఈ గోంగూర చెట్టు గుబురుగా పెరిగి, విస్తారంగా ఆకులు అందజేస్తోంది. కృష్ణారెడ్డి భార్య సరోజనమ్మ మాట్లాడుతూ ఈ మొక్క నుంచి పండిన గోంగూరను అమెరికాలో నివసిస్తున్న తమ కుమార్తె అన్నపూర్ణకు రెండు సార్లు పంపినట్లు తెలిపారు. ఇంట్లో నాటిన చిన్న మొక్క చెట్టుగా మారి, సంవత్సరం పాటు పెద్ద ఎత్తున గోంగూరను అందించడం గ్రామంలో ఆసక్తి రేకెత్తించింది. పెద్ద ఎత్తుకు పెరిగి పుష్కలంగా ఆకులు ఇచ్చే ఈ గోంగూర చెట్టును చూడటానికి గ్రామస్థులు తరలివస్తూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## వెలిదండలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

గరిడేపల్లి,సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):

దసరా పండుగ సందర్భంగా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 24 నుంచి 30 వరకు వెలిదండ జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో ఈ పోటీలు జరుగనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. పోటీల ప్రారంభోత్సవానికి నీటిపారుదల, పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు యూత్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆదివారం మంత్రికి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ పోటీలకు ఎంట్రీ ఫీజు రూ. 500గా నిర్ణయించారు. ప్రథమ బహుమతి రూ. 25,000, ద్వితీయ బహుమతి రూ. 20,000, తృతీయ బహుమతి రూ. 15,000, నాలుగో బహుమతి రూ. 10,000గా ప్రకటించారు. కబడ్డీతో పాటు పురుషుల టగ్ ఆఫ్ వార్, గ్రామస్థాయి మహిళా కబడ్డీ, మహిళల తాడు లాగుట, బతుకమ్మ పోటీలు కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 6281111757, 9951320946, 9505579593 నెంబర్లను సంప్రదించాలని కోరారు.



# రియల్ దళారుల మాయాజాలం...!

## వైటిపిఎస్ అదనపు భూ సేకరణ చేపడుతుందంటూ పుకార్లు

## జాబ్ కార్డ్ వస్తుందని నమ్మి... ఎక్కువ ధరకు భూములు కొంటున్న అమాయక జనం



**దామరచర్ల, సెప్టెంబర్ 21,( ప్రజాజ్యోతి ):**

రియల్ ఎస్టేట్ దళారుల మాయ మాటలు.. గ్లోబల్ ప్రచారాలతో... తమవారికి యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఉద్యోగాలు వస్తాయన్న ఆశతో... అమాయక జనం ఎక్కువ ధర చెల్లిస్తూ... అప్పులు తెచ్చిమరీ ఎగబడి భూములు కొంటూన్న పరిస్థితి దామరచర్ల మండలం పీర్లపాలెం వద్ద తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ పరిసర ప్రాంతంలో నెలకొంది. ప్లాంట్ నిర్మాణంలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు ఇప్పటికే పరిహారంతో పాటు సుమారు 500 మందికి ఉద్యోగాలు కల్పించారు తెలంగాణ ప్రభుత్వం, జెన్కో అధికారులు . ఇదే సాకుగా చూపిస్తూ కొందరు రియల్ ఎస్టేట్ దళారులు పనికిరాని భూములను అంటగట్టి జేబులు నింపుకునేందుకు పక్కాగా స్కెచ్ వేశారు. దానిలో భాగంగా వై టి పి ఎస్ నిర్వహణ కోసం మరికొంత భూమి అదనంగా సేకరించనున్నారని, దానిలో ఒక గుంట భూమి పోయిన వారికి కూడా పరిహారంతో పాటు జాబ్ కార్డు వస్తుందని మాయ మాటలతో పథకం ప్రకారం ప్రచారం చేయటంతో, యాదాద్రి పవర్ ప్లాంట్ కోసం సేకరించిన భూములకు సమీపంలో ఉన్న భూములను ఒక గుంట 6 నుండి 8 లక్షల వరకు (ఎకరం 2.40 కోట్ల చొప్పున) అమాయక జనానికి అంటగడుతూ సొమ్ముచేసుకుంటున్నారని తెలిసింది. నిజంగానే జాబ్ కార్డు వస్తుంది, తమ పిల్లలకు ఉద్యోగం దక్కి బంగారు భవిష్యత్తు ఉంటుందన్న భ్రమలో వీర్లపాలెం,తాళ్ల వీరప్పగూడెం, నర్సాపురం, దామరచర్ల,పరిసర గ్రామాలతో పాటు, దూరప్రాంతాల నుండి కొందరు ఎగబడి మరీ భూములను కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. ఈ మధ్యకాలంలో స్థానిక రెవెన్యూ కార్యాలయంలో భూముల రిజిస్ట్రేషన్లు ఒక్కసారిగా పెరిగిపోవడం తో ఆరాతీయగా అసలు విషయం బయటపడినట్లు ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే 70 నుండి 100 మంది వరకు భూములు కొనుగోలు చేసినట్లు సమాచారం. కాగా వైటిపిఎస్ కోసం ఎలాంటి అదనపు భూసేకరణ చేపట్టడంలేదంటూ జెన్కో అధికారులు స్పష్టం చేసినట్లు సమాచారం. వై టి పి ఎస్ ప్లాంట్ పేరిట జరుగుతున్న మోసాలలో ఇదోరకం మోసం కొనసాగుతుంది. ఇప్పటికైనా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి, మోసాలకు అడ్డుకట్ట వేయాల్సి ఉంది.

# ఖబర్దార్... నాగం వర్షిత్ రెడ్డి...!

## జానారెడ్డి కుటుంబాన్ని, బిఎల్ఆర్ ను విమర్శించే స్థాయి నీది కాదు

## ఆగ్రహించిన కాంగ్రెస్ నాయకులు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 21,( ప్రజా జ్యోతి)**

యూరియా పంపిణీ లో అక్రమాలు జరిగాయని నిరాధార ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం ఖబర్దార్ అంటూ నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు మిర్యాలగూడ కాంగ్రెస్ నాయకులు. ఆదివారం పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, గుండు నరేందర్ గౌడ్, చిరుమర్రి కృష్ణయ్య, బెజ్జం సాయి లు మాట్లాడుతూ శనివారం మిర్యాలగూడలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దలు జానారెడ్డి కుటుంబం పై, మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ పై నిరాధారమైన నిందారోపణలు చేశారని అన్నారు. ఆస్పత్రి పేరుతో భ్రూణ హత్యలు చేసి లక్షలు వెనకేసుకుని, డబ్బులు ఇచ్చి జిల్లా అధ్యక్ష పదవి లో కూర్చున్న వర్షిత్ రెడ్డికి జానారెడ్డి కుటుంబాన్ని, ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను విమర్శించే స్థాయి లేదన్నారు. యూరియా పంపిణీలో జిల్లాలో 200 కోట్లు అవినీతి జరిగిందంటూ తప్పుడు ఆరోపణలు చేసే నీకు నిరూపించే సత్తా ఉందా అంటూ ప్రశ్నించారు. యూరియా పక్కదారి పట్టించారంటూ ఆరోపణలు చేస్తున్న నాగం వర్షిత్ రెడ్డి జిల్లాలో ఎక్కడైనా అక్రమాలు బయటపెట్టిన దాఖలాలు లేవని అన్నారు. యూరియా కంపెనీలో అక్రమాలు జరిగాయని నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని,తమ ఛాలెంజ్ ను స్వీకరించే దమ్ము నీకు ఉందా అంటూ సవాల్ విసిరారు. ప్రజా సంక్షేమం కోసం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన చరిత్ర మా నాయకుడు బి ఎల్ ఆర్ దని, ఆస్పత్రి పేరుతో అక్రమంగా దోచుకున్న చరిత్ర నీదని ఎద్దేవా చేశారు. అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ నాయకుల పై బురదజల్లే ప్రయత్నం చేస్తే దీటుగా సమాధానమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, పగిడి రామలింగయ్య యాదవ్, పగిడిమర్రి నరసింహారావు, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి,గంధం రామకృష్ణ, గోదాల జానకిరామ్ రెడ్డి, అజారుద్దీన్, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ పాట షూటింగ్ లో అలరించిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం

**గరిడేపల్లి,సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):**



సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం శనివారం సిద్దిపేట జిల్లా ములుగు మండలం కోక్కండ గ్రామంలో బతుకమ్మ పాట చిత్రీకరణ లో డప్పుల దరువులతో అలరించారు.ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న తో కలిసి షూటింగ్ లో పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్రములో పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి కలిగిన పండుగలో మా బృందానికి అవకాశం కల్పించడం పట్ల తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహా రెడ్డి,అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందె భాస్కర్ కీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ పోగ్రామ్ లో డప్పులు బృందం సభ్యులు కల్పన,స్వరూప, నాగమణి,చంద్రకళ,శోభన్,రాణి, ధనమ్మ,రజిత,భువనేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి తొలి చీరే సారే సమర్పణ



**చిట్యాల సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

చిట్యాల కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా చిట్యాల పట్టణ పద్మశాలీలు ఆదివారం అమ్మవారికి చేనేత పట్టుచీర, సారెను సమర్పించారు.శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భాజా భజంత్రీల నడుమ కోలాటాలతో పల్లకిలో అమ్మవారి చీరతో పట్టణంలో శోభయాత్ర నిర్వహించి అమ్మవారి దేవాలయానికి చేరుకొని దేవస్థానం చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ కు చీర సారె అందజేశారు. అనంతరం అమ్మవారికి చీర అందజేసిన దాత చేపూరి శ్రీనివాస్ శోభ దంపతులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు జెల్లా మనోహర్, ప్రధాన కార్యదర్శి గంజి వెంకటేశం, కోశాధికారి కుకుడాల గోవర్ధన్, జెల్లా సత్తయ్య, వలకీర్తి రమేష్, గంజి కృష్ణయ్య, గంజి సుధాకర్, రాపోలు లక్ష్మయ్య, గంజిఅంజయ్య, మిర్యాల ప్రకాష్, గంజి గోవర్ధన్ వనం అంజయ్య, జెల్లా రమేష్, తడక మురళి, కస్తూరి కృష్ణమోహన్, మిర్యాల గణేష్ పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును తనిఖీ చేసిన:పుట్ల శ్రీనివాస్



చిట్యాల సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల మండలము తాళ్ల వెల్లంల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రమును జిల్లా వైద్యాధికారి డా పుట్ల శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేసీ పలు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ సెక్రటరీకి గ్రామాలలో సీజనల్ వ్యాధులు రాకుండా ఎప్పటికప్పుడు శానిటైజేషన్ చేయాలని సూచించారు. అనంతరం రోజువారి పేషెంట్లు పట్టిక పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో డా కళ్యాణ్ చక్రవర్తి,ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ సుజిత, ఏఎన్ఎంలు ఎం పద్మ, బి శైలజ, ఆశలు, కే. రేణుక, జె. విజయ, బి లక్ష్మి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే జైవీర్

హాలియా,సెప్టెంబర్21(ప్రజా జ్యోతి) : మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్త మోతా నాయక్ ఇటీవల చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు.విషయం తెలుసుకున్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఆదివారం నివాసానికి వెళ్లి పరామర్శించి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం హాలియా మార్కెట్ డైరెక్టర్ మోసంగి వెంకటేశ్వర్లు ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేయించుకుని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిన వెంటనే కొట్టాల గ్రామంలో ఆయన స్వగృహానికి వెళ్లి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



# తెలంగాణ సాధనలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర చిరస్మరణీయం...! - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 21,( ప్రజాజ్యోతి )**

: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర చిరస్మరణీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1969 తొలిదశ తెలంగాణ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి మంత్రి పదవిని కూడా తెగించిన త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో, మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి దేశ సేవకు అంకితమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. దశాబ్దాల తెలంగాణ కల సహకారమైన వేల ఆశ్చర్యకల స్వప్నాన్ని మాత్రం ఆయన చూడలేకపోవటం బాధాకరమన్నారు. ఉద్యమాలతో పాటు ప్రజాప్రతినిధిగా నిరంతరం ప్రజాసేవ కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ తప్పించారన్నారు. ఆయన స్ఫూర్తితో వారి ఆశయసాధనలో ప్రతి ఒక్కరం భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధీరావత్ స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, చిలుకూరి బాలు, దేశిడి శేఖర్ రెడ్డి, గోదాల జానకిరామ్ రెడ్డి, నాగు నాయక్, పైడిమర్రి నరసింహారావు, పద్మశాలి నాయకులు పాల్గొన్నారు.



## అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)**



కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని జలాల్ పూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ సమావేశ కార్యక్రమం ఆదివారం రోజున నిర్వహించగా ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా గుండ్ల మహేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు ఏదుల శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బేరు శివాజీ, సహాయ కార్యదర్శి మహంకాళి శ్రీకాంత్, ప్రచార కార్యదర్శి కొండపల్లి జగదీశ్వర్, కార్యవర్గ సభ్యులు బైరు రామచంద్రం, మహంకాళి రాములు, జిలకపల్లి నరసింహారెడ్డి, నూతన యువజన గ్రామ శాఖ అధ్యక్షుడిగా పిట్ట ప్రశాంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు బైరుహరి, ప్రధాన కార్యదర్శి బండ బాలకృష్ణారెడ్డి, ఎండి గౌస్ పాషా, గ్రామ శాఖ కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా కేసారం శ్రీకాంత్ రెడ్డి, ఓబీసీ మోర్చా ఎన్నికయ్యారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న పూర్వ విద్యార్థులు

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**

చిన్ననాటి జ్ఞాపకాలు మరువలేనివని ఆనాటి రోజులను స్నేహితులు గుర్తుచేసుకొని ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ సందడిగా గడిపారు. మఠంపల్లి వివేక వర్ధిని హైస్కూల్లో 1976-1977 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం కోదాడ పట్టణంలోని ఎస్వి డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ సందడిగా గడిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యతోపాటు నైతిక విలువలకు కట్టుబడి ఉంటేనే జీవితం సాఫీగా సాగుతుందని



అన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గుర్తు చేసుకొని నాడు ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణతోనే తాము ఉద్యోగాలు సాధించి వివిధ రంగాల్లో స్థిరపడ్డామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని సైదేశ్వరరావు, తాటికొండ కృష్ణారెడ్డి, కోటిరెడ్డి,తీగల చంద్రశేఖర్ రెడ్డి, తిప్పన వెంకటరెడ్డి, మధుసూదన్ రావు,సుధాకర్ రెడ్డి, వేణుగోపాలరావు, క్లైమేన్స్, పుష్ప,దుర్గా భవాని తదితరులు పాల్గొన్నారు.



# నవరాత్రులకు ముస్తాబైన చిట్యాల
# కనకదుర్గమ్మ ఆలయం

## నేటి నుండి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు
## ముఖ్య అతిథిగా రానున్న ఎమ్మెల్యే వేముల
## ఉత్సవాల నిర్వహణకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు

**ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు**



చిట్యాల సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి ప్రతినిధి): నల్గొండ జిల్లా, చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఈనెల 22వ తేదీ సోమవారం నుండి అక్టోబర్ 2వ





తేదీ గురువారం వరకు అమ్మవారి నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ తెలిపారు. చిట్యాల ఆలయ ఆవరణలో ఆదివారం ఏర్పాట్లు నిర్వహణ గురించి ఆలయ కమిటీ డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్టా సాయిలు, వనమా నిఖిల్ కుమార్ లతో సమాలోచన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సోమవారం గణపతి పూజ కలశస్థాపనతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విచ్చేసి ఉత్సవాలను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు పెద్ద ఎత్తున ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతినిత్యం కుంకుమార్చనలు నిర్వహించబడతాయన్నారు.

### ప్రత్యేక పూజ కార్యక్రమాలు:

ఉత్సవాలలో భాగంగా జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమాల గురించి తెలుపుతూ.... 22న సోమవారం గణపతి పూజ కలసిస్తాపన, 24 న బుధవారం 108 రకముల ప్రసాదముల నివేదన, 25న గురువారం 108 రకముల చీరలతో అమ్మవారి అలంకరణ, 26న శుక్రవారం సామూహిక కుంకుమార్చనలు, 29న సోమవారం చిన్నారులచే సరస్వతి పూజ, సాయంత్రం సద్దుల బతుకమ్మ వేడుకలు, 30వ తేదీ మంగళవారం దుర్గాష్టమి, దుర్గా నవగ్రహ హోమము, అక్టోబర్ 1న బుధవారం అమ్మవారి శోభాయాత్ర, రథోత్సవము కళాకారుల ఆటపాటలు, సాంస్కృతిక విన్యాసాలతో కన్నుల పండుగగా నిర్వహించనున్నట్లు చైర్మన్ వివరించారు. ఆయా కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సాగర్ కృష్ణా నదిలో హైదరాబాద్ వాసి రాంబాబు గల్లంతు..

## కృష్ణానదిలో గాలింపు చర్యలు చేపట్టిన పట్టణ ఎస్ఐ ముత్తయ్య..





**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ కృష్ణా నదిలో హైదరాబాద్ వాసి దిరిసిర్ల రాంబాబు గల్లంతు అయినట్లు నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య తెలిపారు,ఆదివారం నాగార్జునసాగర్ శివాలయం వీఐపీ పుష్కర ఘాటు వద్ద కృష్ణా నదిలో విషాద ఘటన చోటు చేసుకుంది,స్థానిక ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ చింతల్ కు చెందిన దిరిసెల రాంబాబు,తండ్రి నరసింహారావు వయసు 45 సంవత్సరలు మైలాన్ ఫార్మా కంపెనీ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నారు,ఆదివారం,తన భార్య సుహాసిని, తన ఇద్దరు కుమారులతో కలిసి సాగర్ సందర్శనకు వచ్చారు,ఉదయం సుమారు 11:00 గంటల సమయంలో శివాలయం వీఐపీ పుష్కర ఘాట్ వద్ద స్థానం చేసే క్రమంలో కృష్ణానది లో నీటి ప్రవాహం ఉదృతంగా కొనసాగుతుండడంతోనీటి తాకిడికి గల్లంతయినట్లు తెలిపారు,ఈ



మేరకు తన భార్య సుహాసిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కృష్ణా నదిలో స్థానిక మత్స్యకారుల పడవ సహాయంతో గాలింపు చర్యలు చేపట్టినట్టు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్ఐ ముత్తయ్య మాట్లాడుతూ నాగార్జునసాగర్ జలాశయం 26 క్రస్ట్ గేట్ల ద్వారా భారీగా వరద ఉధృతి దిగువకు కొనసాగుతుండడంతో కృష్ణా నదిలో గాలింపు చర్యలకు కొంత ఆటంకం కల్పించిందని అన్నారు,కానీ స్థానిక మత్స్యకారులతో సాయంత్రం వరకు గాలింపు చర్యలు,చేపట్టం కానీ గల్లంతయిన వ్యక్తి ఆచూకీ లభించలేదని తెలిపారు,ఈ గాలింపు చర్యల్లో పోలీస్ సిబ్బంది,స్థానిక మత్స్యకారులు,వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

# ప్రజలు కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారు

## మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి
## బిఆర్ఎస్ లో చేరిన మాజీ సర్పంచ్ దేవీలాల్, పలువురు గిరిజన లు
## కండువాలు కప్పిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం,**

సెప్టెంబర్ 21, (ప్రజాజ్యోతి) : ప్రజలు మళ్ళీ కెసిఆర్ పాలననే కోరుకుంటున్నారని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం వాచ్చాతండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దేవీలాల్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం హైదరాబాదులో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి దేవీలాల్ నాయక్ తో పాటు అతని వెంట వచ్చిన వారందరికీ బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ పార్టీని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కనీసం ఎరువులు కూడా సరఫరా చేయలేని దుస్థితిలో ఉందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. కనీసం స్థానిక సంస్థల ఎన్నికలను కూడా నిర్వహించలేని పరిస్థితిలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ, మాజీ సింగిల్ విండో చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవితా సాగర్, దోటి జంగయ్య, నాయకులు శంకరాచారి, మొన్న ఇంద్రసేనారెడ్డి, నల్పరాజు రమేష్, జెక్కిడి ధన్వంత రెడ్డి, గడ్డం నరేష్, పాల్గొన్నారు.

# సాగర్ లో టూరిజం లో బతుకమ్మ సంబరాలు



**నాగార్జునసాగర్ సెప్టెంబర్21(ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ తెలంగాణ టూరిజంలో ఆదివారం టూరిజం విజయ విహార్ అతిథిగృహంలో మేనేజర్ కిరణ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.బతుకమ్మ మొదటి రోజు సందర్భంగా ఎంగిలిపూల బతుకమ్మను విజయ విహార్ లోని టూరిజం సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సంబరాలు చేసుకున్నారు. అనంతరం పవిత్ర కృష్ణా నదిలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.ఈ బతుకమ్మ వేడుకల్లో టూరిజం సిబ్బంది పాల్గొన్నారు.



# అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయం

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):**

అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయం అని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.ఆదివారం మహాలయ పక్ష అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని రిలయన్స్ ట్రెండ్స్ ఎదురుగా సుమన్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.స్నేహితులంతా కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయం అన్నారు.మహాలయ పక్ష అమావాస్య రోజున చేసే అన్నదానం చాలా ప్రాముఖ్యత కలిగి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్,ఈగ దయాకర్, రవ్వ కేశవరెడ్డి, గుండా వెంకన్న, గోపారపు రాజు, కొండా శ్రీనివాసరావు, బచ్చు పురుషోత్తం, బొల్లం సురేష్,చందా రాజశేఖర్,నెమిలిపురి నరేందర్,ఉప్పలంచ కృష్ణ, చిత్తలూరి శ్రీధర్ రావు,కర్నాటి వంశీ, గుడిపాటి రమేష్, నరేంద్రుని విద్యాసాగర్, బెలిదే అంజయ్య, గోరెంట్ల సంపత్,పబ్బా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ నాగారం మండల నూతన అధ్యక్షుడిగా చిప్పలపల్లి నాగార్జున



**నాగారం సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**

నాగారం మండల కేంద్రంలో ధర్మ సమాజ పార్టీ నాగారం మండల కమిటీని జిల్లా కన్వీనర్ సూరెపెల్లి సైదులు ఆధ్వర్యంలోఎన్నుకోవడం జరిగింది. ముఖ్య అతిథులుగా బీసీ, ఎస్సీ ,ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులు నిరంజన్ యాదవ్, విజయరామరాజు పాల్గొన్నారు. ధర్మ సమాజ్ పార్టీ నాగారం మండల నూతన అధ్యక్షుడిగా చిప్పలపల్లి నాగార్జున , ఉపాధ్యక్షులుగా రావుల వినయ్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా పేరాల పెద్ద శ్రీనివాస్ ,కోశాధికారిగా పేరాల వీరేష్ ,కార్యదర్శులుగా బెల్లి వీరయ్య యాదవ్, కందె విజయ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తన ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బిఎల్ఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**మిర్యాలగూడ,సెప్టెంబర్ 21,(ప్రజాజ్యోతి):**

రైతుల సంక్షేమం కోసం తన కుమారుడి వివాహం కోసం ఖర్చు చేయాలనుకున్న రూ.2 కోట్ల రూపాయలను సీఎం రేవంత్ రెడ్డికి అందించడం పట్ల మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) చిత్రపటానికి మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజారుద్దీన్ మాట్లాడుతూ రాజకీయాల్లోకి రాని సమయంలోనే ఎన్నో ప్రజా ఉపయోగ కార్యక్రమాలను చేసిన బిఎల్ఆర్ ఎమ్మెల్యే బాధ్యతలు చేపట్టిన తర్వాత సైతం అదేవిధంగా ఉదారతను చాటుకుంటూ రైతుల సంక్షేమం కోసం వారి ఇండ్లలో ఆనందం కోసం తన వంతుగా తన కుమారుడి రిసెప్షన్ ను రద్దు చేసుకొని అట్టి డబ్బును మంచి పనికి వినియోగించడం వల్ల పలువురికి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గంధం రామకృష్ణ, రమేష్ నాయక్ షేక్ అబ్దుల్లా, వెంకటేష్ గౌడ్, సికిందర్, బంటు శ్రీనివాస్, ఆరిఫ్, సతీష్ ఉన్నారు.



# డాక్టరేట్ పొందిన శివకుమార్‌కు ఘన సన్మానం



**ఆలేరు, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

రసాయన శాస్త్రంలో ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకున్న ఉపాధ్యాయుడు ఎలగందుల శివకుమార్ ను ఆలేరు పట్టణానికి చెందిన శ్రీ మార్కండేయ స్వామి దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. తల్లిదండ్రులు లేని పరిస్థితిలో నిరుత్సాహం చెందకుండా చేనేత వృత్తిని కొనసాగిస్తూ అన్న దయాకర్, తమ్ముడు భాను ప్రకాష్ సహకారంతో ఉన్నత విద్య పూర్తి చేసిన శివకుమార్ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును సొంతం చేసుకున్నాడని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ మార్కండేయ స్వామి దేవాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో డా. శివకుమార్ మరియు ఎలగందుల దయాకర్‌లను గ్రామ పెద్దలు, బంధువులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చింతకింది మురళి, యంబ నరసింహులు, చింతకింది రామాంజం, గుజ్జ అశోక్, రేగోటి వెంకటేష్, కాముని రవి, భేతి వెంకటేష్, భేతి నాగరాజు, గుజ్జ మణి, సామల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తిని కొనసాగించాలి

## -మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 21,( ప్రజాజ్యోతి ):**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర చిరస్మరణీయమని, ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1969 తొలిదశ తెలంగాణ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి మంత్రి పదవిని కూడా తెగించిన త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో, కెసిఆర్ ఆధ్వర్యంలో జరిగిన మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కొండా లక్ష్మణ్ బాపూజీ ఇంటిలోనే పురుడు పోసుకుందన్నారు. ఈ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి దేశ సేవకు అంకితమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు.ఆయన స్ఫూర్తితో వారి ఆశయసాధనలో ప్రతి ఒక్కరం భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశెట్టి కోటేశ్వరరావు, పెండ్యాల పద్మ, తిరందాసు విష్ణు, సిరిసనగండ్ల ఈశ్వర చారి, కూరపాటి సాంబశివరావు, ఆంజనేయులు కిరణ్ డాక్టర్ అంజయ్య, చిలుకూరి శ్యామ్ భావాండ్ల పాండు పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుండాల మండలంలో బతుకమ్మ ఉత్సవాలు

**గుండాల సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని వివిధ గ్రామాలతో పాటు గుండాల మండల కేంద్రంలో ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాన్ని లెక్కచేయకుండా మహిళలు వర్షంలో నానుకుంటూ వచ్చి గ్రామ సమీపంలో ఉన్న దేవతల బండపై బతుకమ్మలు ఆడి పాడారు ఈ సందర్భంగా మహిళలు చాలా ఇబ్బంది పడ్డా పరిస్థితి భారీ వర్షాన్ని తట్టుకొని కూడా బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించి వర్షంలోనే మహిళలు బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేశారు.



# ఐమాక్స్ లైట్స్ మంజూరు చేసిన ఎమ్మెల్యే.

**నాగారం సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డి పల్లె గ్రామానికి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ సహాయ సహకారంతో విద్యుత్ దీపాలను మంజూరు చేశారు.ఆయన ఆదేశాల మేరకు గ్రామానికి మంజూరైన ఐమాక్స్ విద్యుత్ దీపాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పసుపులేటి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వద్దే యాదగిరి,యూత్ కాంగ్రెస్ మండల జనరల్ సెక్రటరీ నాతి శ్రీను,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు శిల రవీందర్,శిల మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి,మహేష్ ,వీరయ్య, ఉప్పలయ్య,ఎల్లయ్య,



మహేష్,రామచంద్రు,మధు, మల్లేష్,రాము,కర్ణాకర్, యాదగిరి,శ్రీను,పుల్లయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# తొలి,మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 21,(ప్రజాజ్యోతి):**




తొలి,మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని , మిర్యాలగూడ పట్టణ పద్మశాలి సంఘం కన్వీనర్ పున్నా రాములు,కస్తూరి ప్రభాకర్, జాడి రాజు, రాపోలుపరమేష్ ,మాలోత్ దశరథ్ నాయక్ లు అన్నారు.ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని చేనేత సంఘం,బీసీ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక బీసీ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం తన మంత్రి పదవికి రాజీనామాచేశారని,గవర్నర్ పదవినితృణప్రాయంగా త్యాగం చేశారనిచెప్పారు. చేనేత సంఘం బలోపేతం తో పాటు అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చరిత్రను నేటి తరానికి వివరించాలని,ఆయన కోరుకున్న అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటు పడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అధ్యక్షుడుపిల్లల మర్రి రవికుమార్, గౌరవాధ్యక్షుడు తీరం దాసు వేణు, పున్నదయాకర్ నక్క సత్యం,చిలుకూరి అశోక్,దువ్వ శేఖర్, బీసీ జేఏసీ కో కన్వీనర్లు దాసరాజు జయరాజు, చేగొండి మురళీ యాదవ్,ఈశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

# మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 33వ వార్డులోని గణేష్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో ఆదివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని అన్నారు.ప్రకృతిని పూజించే గొప్ప సంప్రదాయం తెలంగాణ సొంతమని అన్నారు.ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలను పూజిస్తామని తెలిపారు.తెలంగాణ ఆడపడచులు అందరూ సంతోషంగా జరుపుకునే పెద్దపండుగ బతుకమ్మ అన్నారు.బతుకమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.వార్డులోని మహిళలు, చిన్నారులు కలిసి బతుకమ్మ పాటలను ఆలపిస్తూ ఆడిపాడారు.ఈ కార్యక్రమంలో మారం పద్మ, కోట సావిత్రి,చల్లా భారతి, మీలా స్వాతి, విజయ,విమల, సుభాషిని,హిమ బిందు,లక్ష్మి,తేజస్విని,పద్మ లీల. మమత, కవిత, లక్ష్మీ,అనూష, పావని, లక్ష్మమ్మ,భద్రమ్మ,స్వాతి,దుర్గ. మంజుల. రమ. రేణుక. లక్ష్మి. స్వప్న, సత్యవతి, సరిత, చంద్రకళ, స్రవంతి,విమలమ్మ,పద్మ.మ, శ్రీధవి, సూర్యకాల, కలకోటి అనిత,మౌనిక. స్వరూప,వినంత,దండ రవి, బ్రాహ్మ చారి,కోలు సత్యనారాయణ. శ్రీధర్. విక్రము, నర్సన్న,చామకురి రవి,గూడూరు రవి తదితరులు పాల్గొన్నారు.

# చండూరు లో బి ఆర్ ఎస్ నాయకులు అరెస్ట్

**చండూరు సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)**




త్రిబుల్ ఆర్ రోడ్డుకు భూములను కోల్పోయిన రైతులకు న్యాయం జరిగేందుకు బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పిలుపు మేరకు చండూరు మండలం కస్తాల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ మాజీ ఉపసర్పంచి ఊరు గుండ్ల వెంకటేశ్వర్లు తనతో పాటుగా బి ఆర్ ఎస్ కార్యకర్తలు చండూరు మండలం నుండి వెళ్తుండగా చండూరులో ఎస్ఐ వెంకన్న గౌడ్ వాళ్లను అరెస్టు చేసి స్టేషన్కు తరలించడం జరిగింది. భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగేంత వరకు రైతులకు మద్దతుగా పోరాడుతూనే ఉంటామని వారు తెలిపారు.

# సీఎం సహాయనిది పేదవారికి ఆర్థికంగా సహాయపడుతుంది ..ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)**

అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లా సహాయపడుతుందనినాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు,ఆదివారంతిరుమలగిరి సాగర్ మండలంలోని పలు గ్రామాలలో లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం సహాయనిది పేదవారికి ఒక వరం లా సహాయపడుతుంది,ప్రవేట్ ఆసుపత్రులలో చేరి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి వారికి ఆర్థికంగా సహాయపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి,మండల అధ్యక్షులు కృష్ణ నాయక్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు



మేరావత్ మునినాయక్, మండల నాయకులు నాగేందర్ నాయక్, బిచ్యాలు నాయక్,బిక్కు నాయక్,శౌరి నాయక్,భీలు నాయక్,రమేష్, కొండల్, రంగసాయి,పాండు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# బాలాజీ నగర్ ప్రభుత్వ గిరిజన కళాశాల వసతి గృహంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**కోదాడ టౌన్,సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ లో గల ప్రభుత్వ గిరిజన కళాశాల వసతి గృహంలో బతుకమ్మ వేడుకలు ఆదివారం వసతిగృహ సంక్షేమ అధికారి వంగపల్లి పద్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి బతుకమ్మ పాటలకు సందడిగా ఆడి పాడారు. ఈ సందర్భంగా వంగపల్లి పద్మ బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.



# కోదాడలో ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు



**కోదాడ టౌన్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):**



కోదాడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు బాయ్స్ హై స్కూల్ నందు ఆదివారం ఘనంగా ఆరంభమయ్యాయి. మహిళలు పట్టణంలోని అన్ని విధులనుండి తీరొక్క పూలతో బతుకమ్మలను తయారు చేసుకొని గౌరమ్మను పూజించారు. బతుకమ్మ పాటలతో కోలాటాలతో సందడిగా ఆడి పాడారు.

## సీఐటీయూ పట్టణ కన్వీనర్ గా తిరుపతి రామూర్తి



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 21,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ పట్టణం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సీఐటీయూ పట్టణ మహాసభలో పట్టణ కన్వీనర్ గా తిరుపతి రామూర్తి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. వారి ఎన్నిక పట్ల ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి రామూర్తి మాట్లాడుతూ పట్టణం లో కార్మికులు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారం కోసం పదునైన కార్మిక పోరాటాలు నిర్వహించి సీఐటీయూ బలోపేతం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

## మొదలైన ఎంగిలి పూల బతుకమ్మ సందడి

**నాంపల్లి, సెప్టెంబర్ ,21(ప్రజా జ్యోతి):**

మండల వ్యాప్తంగా పలు దేవాలయం సన్నిధిలలో పలు రకాల పాటలతో దయగల మారాణి గౌరీదేవి ఉయ్యాలో అంటూ ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు నిర్వహించినారు. గౌరీదేవిని రోజుకో రూపంలో తొమ్మిది రోజులపాటు తొమ్మిది రూపాయలలో భక్తులు పూజిస్తారు. బతుకమ్మ పండుగలో భాగంగా తొమ్మిది మొదటి రోజు ప్రకృతిని ఆరాధించే ఆడపడుచులు తీరొక్క రంగు రంగుల పువ్వులతో బతుకమ్మలు పేర్చి, గౌరమ్మ దేవతను అత్యంత భక్తి



శ్రద్ధలతో భక్తులు పూజించారు. భక్తులు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం బతుకమ్మలను ఒక్క దగ్గరికి చేర్చి చుట్టూ ఆట పాటలతో మహిళలు, చిన్నారులు పాల్గొని బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు. ఎంగిలిపూల బతుకమ్మ ముందు రోజు ఆడవాళ్లు పొలాలు, చెట్లు, గట్ల వెంట తిరిగి అందమైన రంగురంగుల పూలను సేకరిస్తారు. తొలిరోజు బతుకమ్మను తంగేడు పూలు, గునుగు, తామర, చామంతి పూలు, బంతిపూలు రకరకాల పూలను ఉపయోగిస్తారు. ముందుగా తంగేడు పూలు అమర్చిన తర్వాత రంగురంగుల పూల ఆధారంగా ఇతర పూలను పేర్చుతారు. ముందు తీసుకొచ్చిన పూలను వాడిపోకుండా నీటిలో వేసి ఉంచుతారు. ఇలా చేయడం వలన పూలు నిద్ర చేస్తాయని తెలిపారు. అందుకే వీటితో అమర్చిన బతుకమ్మను ఎంగిలి పూల బతుకమ్మ అంటారని దేవాలయ పూజారులు, పెద్దలు అన్నారు.

### ఘనంగా పోచంపల్లిలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పూల పండుగ బతుకమ్మ వేడుకలలో భాగంగా మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మను భూదాన్ పోచంపల్లి మండల వ్యాప్తంగా ఆడపడుచులు అందరూ సంతోషంగా సంప్రదాయ బద్ధంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ అలాగే డీజె వాయిద్యలతో సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.



# నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు

### చౌటుప్పల్ మండలంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం ...ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్, సెప్టెంబర్ 21 ( ప్రజా జ్యోతి ) :**

మునుగోడు నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నట్లుగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో నీటి ఎద్దడిని నివారించడానికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో రూ. 60 లక్షల నిర్మాణ వ్యయంతో అభివృద్ధి చేసిన రెండు (పారిశ్రామిక పార్కులో ఒకటి, మల్కాపురం గ్రామంలో మరొకటి) ఊట బావులను ఆదివారం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఊట బావుల నిర్మాణానికి సహకరించిన ఐఓసీఎల్ సిబ్బందిని అభినందించారు. పుష్పగుచ్చాలు అందజేసి సన్మానించారు. అదేవిధంగా దండు మల్కాపురం గ్రామంలో 10 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా భవనంను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ఊర చెరువు సుందరీకరణకు రూ. 3.1 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన నిర్మాణం పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సుందరీకరణలో భాగంగా చెట్ల తొలగింపు, చెరువు కట్ట పటిష్టమయ్యే పనులు, కట్ట వెడల్పు పనులతో పాటు గ్రీనరీ రైలింగ్ వివిధ పనులు చేపట్టనున్నారు. అనంతరం మండలంలోని చిన్న కొండూరు గ్రామంలో రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించిన బీసీ




రజక కమ్యూనిటీ హాల్ భవనాన్ని రాజ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమ గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమాలలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్, ఎండి హన్ను, బత్తుల విప్లవ కుమార్, చిలుకూరి మల్లారెడ్డి, మొగుదాల రమేష్, కొయ్యడ సైదులు, సందగళ్ళ సతీష్, బొడిగె బాలకృష్ణ, ఊడుగు శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్, దేప రాజు, బద్దం కొండల్ రెడ్డి, మునుకుంట్ల నరసింహ గౌడ్, బోయ దేవేందర్, సుర్వి నరసింహ, బాబా షరీఫ్, ఉప్పు భద్రయ్య, కంచరకుంట్ల రామ్ రెడ్డి, కాంశెట్టి భాస్కర్, గుర్రం వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కంటి చూపు సక్రమంగా ఉన్నప్పుడే ప్రపంచాన్ని చూడగలుగుతాం

### చౌటుప్పల్ లో 9 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం ..ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్, సెప్టెంబర్ 21 ( ప్రజా జ్యోతి ) :**

ప్రతి ఒక్కరికి కంటి చూపు సక్రమంగా ఉన్నప్పుడే ప్రపంచాన్ని చూడగలుగుతామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు




నియోజకవర్గంలోని చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం 9వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు, కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అందరికీ కంటి చూపు సక్రమంగా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కంటి లోపం ఉన్న ప్రజలు కంటి వైద్య పరీక్షలు చేయించుకుంటున్న తీరును పరిశీలించారు..వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వారిలో



ఎంత మంది ఆపరేషన్ లకు ఎంపిక అవుతున్నారని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు..వైద్య పరీక్షలు చేయించుకోడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన వసతి కల్పించి స్వయంగా భోజనం వడ్డించారు. అక్కడే అందరితో కలిసి భోజనం చేశారు.. ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు భారీ స్పందన వస్తోంది. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్, ఎండి హన్ను, బత్తుల విప్లవకుమార్, మొగుదాల రమేష్ గౌడ్, కొయ్యడ సైదులు గౌడ్, బొడిగే బాలకృష్ణ, సందగళ్ళ సతీష్, ఊడుగు శ్రీనివాస్ గౌడ్, ఊడుగు రమేష్ గౌడ్, బోయ దేవేందర్, సుర్వి నర్సింహ, ఉప్పు భద్రయ్య, బాబా షరీఫ్, బద్దం కొండల్ రెడ్డి, కంచరకుంట్ల రామ్ రెడ్డి, కాంసెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలో మొదటి స్థానం

**-హుజూర్ నగర్ లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ**

**-రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):**

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే ముందు ఉన్నదని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలో ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ , దివ్యాంగుల జీవన భృతి చెక్కులు, మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలోని 7 మండలాలకు చెందిన 425 మంది మహిళలకు 3 కోట్ల 98 లక్షల 95 వేల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. దివ్యాంగుల జీవనో వృత్తి క్రింద 4 గురికి ఒక్కొక్కరికి 50,000 చొప్పున 2 లక్షల రూపాయలు, సీఎం రిలీఫ్ ఫండ్ కింద 1 కోటి 22 లక్షల రూపాయలు పంపిణీ చేశారు. అలాగే హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఇప్పటివరకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 3 వేల మందికి 13 కోట్ల 31 లక్షల చెక్కులను పంపిణి చేయటం జరిగిందని తెలిపారు. పిల్లలకు విద్య, వైద్యం, రోడ్లు, వంతెనలు, కరెంటు విషయంలో హుజూర్ నగర్ ను నెంబర్ వన్ స్థానంలో ఉంచుతానని, మహిళలకు సంబంధించిన అన్ని పథకాలలో





వారిని భాగస్వామ్యం చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ లు, అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పారావు దంపతుల మరణం బాధాకరం

**-గెల్లి రవి కుటుంబానికి ప్రజా జీవితంలో మంచి భవిష్యత్తు ఉంది**

**-ఇరిగేషన్,సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):**

డిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి తల్లిదండ్రులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గెల్లి అప్పారావు అరుణ ల మరణం బాధాకరం అని ఇరిగేషన్,సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం ఇటీవల అనారోగ్య కారణాల చేత రోజుల వ్యవధిలో మృతి చెందిన గెల్లి దంపతుల చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గెల్లి అప్పారావుతో ఉన్న సన్నిహితం గుర్తు చేసుకున్నారు. వ్యాపార రంగంలో, సేవా రంగంలో గెల్లి అప్పారావు కుటుంబం చేసిన సేవలను కొనియాడారు. గెల్లి అప్పారావు కుటుంబానికి అన్ని విషయాలలో అండదండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గెల్లి రవి అర్చన కుటుంబ సభ్యులు, పలువురు కాంగ్రెస్ నాయకులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలు

**మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న**

**కుటుంబ సభ్యులు తో అతిపెద్ద బతుకమ్మగా**

**మునుగోడు సెప్టెంబర్21(ప్రజా జ్యోతి)**

మునుగోడు పట్టణ కేంద్రంలోని భక్త మార్కండేయ గుడిలో బతుకమ్మ సంబరాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయన్ని తెలియజేసే విధంగా మాజీసర్పంచ్ మిర్యాల వెంకన్నఆదివారం సోగృహంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ మొదటి రోజు సందర్భంగా ఎంగిలిపూల బతుకమ్మ కుటుంబ సభ్యులతోరంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సంబరాలు చేసుకున్నారు. అనంతరం భక్త మార్కండేయ గుడిలో బతుకమ్మల ఆటపాటలతో అతిపెద్ద బతుకమ్మగా ఆకర్షణీయంగా నిలిచింది .



# కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

**హుజూర్ నగర్ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

పట్టణంలోని కనకదుర్గమ్మ దేవాలయం నందు శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి ఇందులో భాగంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయమును విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. ఆదివారం అమ్మవారిని హరిద్రా కనకదుర్గాదేవిగా( పసుపు అలంకరణతో) ఆలయ ప్రధాన పూజారి నరిగిరి నాదుని నరసింహ చార్యులు సర్వాంగ సుందరంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం భక్తులు విశేషంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య భజన మండలి వారు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి రాత్రి వేదమూర్తులు ఆంజనేయ ఉపాసకులు బ్రహ్మశ్రీ నోరి నారాయణమూర్తి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. కార్యక్రమాలకు భక్తుల సౌకర్యార్థం ఆలయ పాలకమండలి విస్తృత ఏర్పాట్లు చేశారు.



# సాగర్ జలాశయానికి భారీగా కృష్ణమ్మ పరవళ్ళు

**ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల**

**జలాశయం నీటిమట్టం 587.60 అడుగులు**

**రిజర్వాయర్ కు ఇన్ ఫ్లో 3,38,437 క్యూసెక్కులు**

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు భారీగా కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది,ఆదివారం సాయంత్రానికి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 3,38,437 క్యూసెక్కుల నీరు సాగర్ ప్రాజెక్టుకు వచ్చి చేరుతుండడంతో,సాగర్ ప్రాజెక్టు అధికారులు 26 రేడియల్ క్రస్ట్ గేట్లను విడుదల చేసి 2,84,316 క్యూసెక్కుల నీరు,విడుదల చేస్తున్నారు, ఇందులో 14 గేట్లు ఐదు అడుగులు,12 పది అడుగుల ఎత్తు విడుదల చేశారు, జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం587.60 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 305.8626,టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 9,500,క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 8,629,క్యూసెక్కులు,జలాశయం ప్రధాన జల విద్యుత్



కేంద్రం ద్వారా 33,292 ,క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ ద్వారా 2,400,క్యూసెక్కులు,వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కుల నీరు దిగుబకు విడుదలవుతుంది,అదేవిధంగా ప్రాజెక్టు నుంచి అవుట్ ఫ్లో పూర్తిస్థాయిలో 3,38,437,క్యూసెక్కుల నీరు దిగువకు కొనసాగుతుంది.



# వరద బాధితులకు సాయం అందించడంలో ప్రభుత్వం విఫలం: హరీష్ రావు

**హైదరాబాద్:**

వరద బాధితులకు సాయం అందించడంలో రేవంత్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రాంగోపాల్ పేట్‌లోని వరద ప్రాంతాల్లో హరీష్ రావు పర్యటించారు. మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో వరదముంపుకు గురైన 1500 కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి ఆయన హోదాను తగ్గించే విధంగా ఉందని, వరద బాధితులకు ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నాలాల పూడిక తీత పనులు వెంటనే చేపట్టాలన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ఎంఎల్ఎల అంశంపై కూడా ఆయన స్పందించారు. బహిరంగంగా పార్టీ కండువా మార్చుకుని పార్టీ మారడంలేదనడం సిగ్గుచేటు అని చురకలంటించారు. పార్టీ మారమని మారిన నేతలు చెబుతున్నారని, మారలేదని రేవంత్ చెప్పడం సరికాదన్నారు. తెలంగాణ దసరా, బతుకుమ్మ పండుగులను ప్రజలు అంగరంగా వైభవంగా జరుపుకుంటున్నారని, బతుకమ్మ పండుగకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. పండుగ పూట గ్రామాల్లో చెత్త ఎత్తడానికి, ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి డబ్బులు లేవన్నారు.వానాకాలానికి ముందు నాలాలన్నీ క్లీన్ చేయాలని, గతంలో కెసిఆర్ నాయకత్వంలో తలసాని శ్రీనివాస్ యాదవ్, కేటీఆర్ హైదరాబాద్ నగరంలో నాలాలన్నీ క్లీన్ చేయించేవారని, రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రిగా ఉంటూ బస్తీలను పట్టిం చుకోవడం లేదని, నాలాలు క్లీన్ చేయకపోవడం వల్ల నాలాల నుండి వరద వచ్చిందన్నారు. ఈ వరదలతో ఇంట్లో ఉన్నటువంటి నిత్యావసర వస్తువులు కూడా కొట్టుకుపోయాయని, తినడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి వచ్చిందని, రేవంత్ ప్రభుత్వం ఒక్క రూపాయి సహాయం కూడా వరద బాధితులకు చేయలేదని ధ్వజమెత్తారు. హైదరాబాద్ నగరంలో 8 మంది నాలాల్లో కొట్టుకుపోయి చనిపోయారని, ఆ చావులకు కారణం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కాదా? అని హరీష్ రావు ప్రశ్నించారు.

# నా జీవితం ముగియబోతోంది...

**హైదరాబాద్:**

తెలంగాణ ఉద్యమం కోసం తన డీఎస్పీ పదవికి రాజీనామా చేసి వార్తల్లో నిలిచిన నళిని, తాజాగా మరోసారి తీవ్ర చర్చనీయాంశమయ్యారు. 'ఇదే నా మరణ వాంగ్మూలం' అంటూ సోషల్ మీడియాలో ఆమె పెట్టిన ఓ బహిరంగ లేఖ ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపుతోంది. తన అనారోగ్యం, రాజకీయ నిర్లక్ష్యం, చివరి కోరికలను వివరిస్తూ ఆమె ఈ లేఖను పోస్ట్ చేశారు. గత కొంతకాలంగా రుమటాయిడ్ ఆర్థరైటిస్‌తో తీవ్రంగా బాధ పడుతున్నానని, తన జీవితం ముగింపు దశకు చేరుకుందని నళిని ఆ లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. సహాయం కోసం ముఖ్యమంత్రికి పెట్టుకున్న దరఖాస్తు బుట్టదాఖలైందని వాపోయారు. ఇప్పటివరకు ఏ రాజకీయ నాయకుడూ తనను గౌరవించలేదని, తాను చనిపో యాక తన పేరును ఎవరూ రాజకీయ లబ్ధి కోసం వాడుకోవద్దని ఆమె ఆ లేఖలో స్పష్టంగా కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలవలేకపోయాననే ఆవేదనను ఆమె పంచుకున్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు ఎనలేనివని

**రామన్నపేట సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**

పద్మశాలీలకు కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు ఎనలేనివని కే.ఎల్.బి.టి వ్యవస్థాపక అధ్యక్షులు పున్న రమేష్ తెలిపారు. ఆదివారం నాడు మండలంలోని వెల్లంకి గ్రామంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి వేడుకలు వెల్లంకి చేనేత సహకార సంఘం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పున్న రమేష్ మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం 1952లో ఆప్కోను స్థాపించారని, ఇతర వృత్తుల వారిని కూడా సహకార రంగ పరిధిలోకి తెచ్చి ఎంతో మేలు చేశారని కొనియాడారు. కే,ఎల్,బి,టి అధ్యక్షులు కొంగర్ గోవర్ధన్, ఉపాధ్యక్షులు ఐటి పాముల పెద్దులు,కార్యదర్శి వనం పురుషోత్తం ,కార్యవర్గ సభ్యులు కొంగరి జానయ్య, మిరియాల సత్తయ్య మిరియాల నరేష్, పున్న వెంకటేష్, రావిటి రమేష్ చేనేత సహకార సంఘం అధ్యక్ష కార్యవర్గ సభ్యులు ఏపూరి సత్యనారాయణ గంజి భాస్కర్,రుద్ర వెంకటేష్, మరియు శ్రీశంభులింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ వనం సత్తయ్య గారు వెల్లంకి పద్మశాలి సంఘం కొంగర నిరంజన్ పున్న వెంకటేశం రావిటి సతీష్, గంజి రంగయ్య తదితరులు ఉన్నారు.



# మరో 24 గంటల్లో బంగాళాఖాతంలో అల్పపీడనం...

**గురువారం నాటికి మరొకటి!**

**ఏపీపై మరో వాన గండం**

**రేపటిలోగా బంగాళాఖాతంలో అల్పపీడనం!**

**గురువారం నాటికి తూర్పుమధ్య, ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం**

**వాయుగుండంగా మారే అవకాశం**

బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాగల 24 గంటల్లో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో రాబోయే రోజుల్లో భారీ వర్షాలు కురవనున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.వాతావరణ పరిస్థితులపై విపత్తుల నిర్వహణ సంస్థ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, రాబోయే 24 గంటల్లో ఏర్పడనున్న అల్పపీడనంతో పాటు, గురువారం నాటికి తూర్పు మధ్య, ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. ఇది శుక్రవారం నాటికి మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఈ వాయుగుండం శనివారం నాటికి దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర మధ్య తీరాన్ని దాటవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ వాతావరణ మార్పుల కారణంగా రాష్ట్రంలో గురు, శుక్ర, శనివారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాలపై దీని ప్రభావం అధికంగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు వ్యవసాయ పనుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించింది. అధికార యంత్రాంగం కూడా ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది.

# యునెస్కో

# తాత్కాలిక జాబితాలో ఏపీకి పెద్దపీట..

**తిరుమల కొండలు, విశాఖ ఎర్రమట్టి దిబ్బలకు గుర్తింపు**

**యునెస్కో తాత్కాలిక జాబితాలో భారత్‌కు చెందిన 7 కొత్త ప్రదేశాలు**

**ఆ జాబితాలో ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుమల కొండలు, ఎర్రమట్టి దిబ్బలు**

**దేశంలో 69కి పెరిగిన తాత్కాలిక వారసత్వ కట్టడాల సంఖ్య**

**తుది జాబితాలో శాశ్వత స్థానం పొందేందుకు ఇది తొలి అడుగు**

**వారసత్వ సంపద పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని కేంద్రం వెల్లడి**

**హైదరాబాద్:**

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రెండు ప్రఖ్యాత సహజ సంపదలకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. తిరుమల కొండలు, విశాఖపట్నం సమీపంలోని ఎర్రమట్టి దిబ్బలు యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల తాత్కాలిక జాబితాలో చోటు దక్కించుకున్నాయి. దేశవ్యాప్తంగా మొత్తం ఏడు సహజ, సుందర ప్రదేశాలకు ఈ జాబితాలో స్థానం లభించడం విశేషం.ఈ కొత్త చేరికలతో భారతదేశంలోని తాత్కాలిక వారసత్వ ప్రదేశాల సంఖ్య 62 నుంచి 69కి పెరిగిందని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో అధికారికంగా వెల్లడించింది. యునెస్కో గుర్తింపు పొందిన ప్రదేశాల తుది జాబితాలో చేరడానికి తాత్కాలిక జాబితాలో స్థానం పొందడం మొదటి, కీలకమైన అడుగు.ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమల కొండలు, ఎర్రమట్టి దిబ్బలతో పాటు, మహారాష్ట్రలోని పంచగని, మహాబలేశ్వర్‌లలో ఉన్న దక్కన్ ట్రాప్స్, కర్ణాటకలోని సెయింట్ మేరీస్ ద్వీపం, మేఘాలయలోని గుహలు, నాగాలాండ్‌లోని నాగా హిల్ ఓఫియోలైట్, కేరళలోని వర్కల క్లిఫ్స్ కూడా ఈ జాబితాలో ఉన్నాయి. భారతదేశ అపురూపమైన సహజ, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించి, ప్రోత్సహించడంలో మా నిబద్ధతకు ఈ గుర్తింపు నిదర్శనమని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తిరుమల కొండల్లోని శిలాతోరణం, ఎపార్కియన్ అన్‌కన్‌ఫర్మిటీ వంటి అరుదైన భౌగోళిక నిర్మాణాలు సుమారు 150 కోట్ల సంవత్సరాల భూమి చరిత్రకు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయని నిపుణులు వివరిస్తున్నారు.